www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 16 ఫిబ్రవరి 2025

5



18న విదేశీ వ్యవహారాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - అమలాపురం

వివిధ విదేశీ వ్యవహారాల అధికా రులతో విదేశీ వ్యవ హారాల విధివిధానాలు అంశాల పట్ల స్పష్టమైన, పరస్పర అవగాహనా సదస్సును స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఈ నెల 18న నిర్వహించను న్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ సదస్సు నిర్వహిస్తారన్నారు. జిల్లా నుంచి విదేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించు కోవాలని సంకల్పించి ప్రయత్నా లు చేపట్టిన వారు, విదేశాలకు వెళ్లి వివిధ కారణాల మూలంగా తిరిగి వచ్చి మరల వెళ్లాలనుకునే వారు, ఏజెంట్లుగా ఉండి ఇక్కడ నుంచి ఇతర దేశాలకు పంపి స్తున్న వారంతా ఈ సదస్సుకు హాజరుకావాలన్నారు. విదేశాల లో ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై ఉన్న సందే హాలను విదేశీ వ్యవ హారాల ప్రతినిధులు ఈ సదస్సులో నివృత్తి చేస్తా రని ఆయన స్పష్టం చేశా రు.

బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు

- అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో కోడిగుడ్లు అందించాలి
- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్


సమావేశంలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేవని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో బర్డ్ ఫ్లూ మీద కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 52 కమర్షియల్ పౌల్ట్రీ ఫారమ్స్‌లో 32 లక్షల కోళ్లు, బ్యాక్యార్డ్ పౌల్ట్రీలలో 24 లక్షల కోళ్లు ఉన్నాయని, వీటిలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. చుట్టు పక్కల జిల్లాల్లో కూడా బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయ్యాయని అన్నారు. జిల్లాలో 41 ర్యాపిడ్ రెస్పాన్స్ బందాలను ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పౌల్ట్రీ యజమానులు బర్డ్ ఫ్లూ కేసులను ఏమైనా దాచి పెడుతున్నారా.ఇతర రాష్ట్రాల నుంచి, చుట్టుపక్కల జిల్లాల నుంచి కోళ్లు జిల్లాలోకి సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదనందున చుట్టుపక్కల జిల్లాలో కూడా కేసులు స్టెబిలైజ్ అవుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో తిరిగి కోడిగుడ్లను పిల్లలకు అందించాలని ఆదేశించారు. కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత కొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కారణంగా జిల్లాలో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కోళ్లు, కోళ్ల ఉత్పత్తులను జిల్లాలోకి రావడంపై ఆంక్షలు విధించడం జరిగిందని ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయిన నేపథ్యంలో ఆరోగ్యవంతమైన కోళ్లను జిల్లాలోకి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. కోడిగుడ్లు, మాంసం విక్రయదారుల మీద కూడా ఎటువంటి ఆంక్షలు విధించవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. మాంసం విక్రయదారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూ లు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయారెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కె.లక్ష్మీనారాయణ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ చేయకుండా చూడాలి

అమలాపురం పట్టణపరిసర ప్రాంతాల్లోని పంచాయతీలకు చెందిన చెత్తను స్థానిక డంప్ యార్డ్ కి తరలించి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు శనివారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి, అధికారులు, గ్రామ పంచాయతీల ఇఒపిఆర్‌డిలతో సమావేశాన్ని నిర్వహించి అమలాపురం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో చెత్తను డంపింగ్ చేస్తున్న రోడ్డు పక్కల ప్రాంతాలను గుర్తించి పిఆర్ సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తూ చెత్తను డంపింగ్ చేయకుండా అవసరమైతే జరిమానాలను మున్సిపల్ తీర్మానం ద్వారా విధించాలని ఆయన ఆదేశించారు. ఆ విధంగా పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారాల డంపింగ్ ప్రాంతాలను నిరోధిస్తూ నేరుగా గ్రామపంచాయతీల నుంచి చెత్తను పట్టణ డంపింగ్ యార్డ్‌కి తరలించి శుద్ధి చేసేందుకు కార్యాచరణ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఒఎన్‌జిసి, బైపాస్ రోడ్డు కిమ్స్ ఆసుపత్రి రోడ్ల వెంబడి చెత్తను ఎక్కువగా డంపింగ్ చేస్తున్నారని అన్నారు. ఈ విధంగా పట్టణ పరిసరాలలో సుమారు 10 డంపింగ్ యార్లు ఉన్నాయని వాటిపై నిఘా ఉంచి నేరుగా పట్టణ డంపింగ్ యార్డ్ కు తరలించి శుద్ధిచేసేందు కు పటిష్టమైన కార్యాచరణను రూపొందిచాలన్నారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న చెత్తను డంపింగ్ యార్డు రూట్లను ప్రాపర్ గా మ్యాపింగ్ చేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రోజువారీగా శుద్ధి చేసే ప్లాంట్‌కు 30 టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఇఒపిఆర్‌డిల సమన్వయంతో బృందాలు ఏర్పాటు చేసి డంపింగ్ యార్డులు సర్వే నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈనెల 20వ తేదీ నాటికి పూర్తిస్థాయి సర్వే నివేదికలను సంబంధిత ప్రతి పాదనలను సిద్ధం చేయాలని ఆయన ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, నరేగా ఏపీడీ రాంబాబు, పిఆర్‌డిఇలు రాజ్‌కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు..


మండల పరిధిలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

రాఘవులు విజయం కోసం ప్రచారం

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డివి.రాఘవులుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికులు కాట్రేనికోనలో పలు ప్రభుత్వ కార్యాలయలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, సచివాలయాలు సొసైటీలలో పట్టభద్రులను కలిసి జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో తమ మొదటి ప్రాధాన్యత ఓటును కార్మికుల పక్షాన పోరాడే డివి.రాఘవులకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు విత్తనాలు రాంబాబు, విప్పర్తి మోహన్ రావు, బడుగు శ్రీనివాసరావు, నీతిపూడి ప్రసాదరావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

గేదెల్లంకలో వికలాంగుల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి - ముమ్మిడివరం


మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న బృందం

అంగ వైకల్యంగల చిన్నారులను గుర్తించి, సదరం క్యాంపు ద్వారా వికలాంగ గుర్తింపు సర్టిఫికెట్స్ మంజూరుకు జిల్లా కోర్టు అదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు కమిటీ బృందం పేర్కొంది. మండల పరిధిలోని గేదెల్లంక పంచాయతీ పరిధిలో శనివారం పన్నెండు మంది సభ్యుల బందం ఇంటింటికీ వెళ్లి 1-18 మధ్య వయస్సు గల చిన్నారులలో ఎవరైనా వికలాంగుల ఉన్నారా అని సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో అర్హత ఉండి వైకల్య సర్టిఫికెట్ లేకపోతే వారిని గుర్తించి, సదరం క్యాంపునకు సిఫార్సు చేస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నాయా, వంటి వివరాలను సేకరించారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తున్నా, ప్రోత్సాహిస్తున్నా అట్టి సమాచారాన్ని మండల లీగల్ కౌన్సిల్‌కు తెలపాలని వివరించారు. ఈ సర్వే లో కొత్తలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఒ కృపామణి, స్థానిక ఆరోగ్య కేంద్రం మహిళా ఆరోగ్య కార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్తలు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ ప్రయిమరీ పాఠశాలగా మార్చాలని వినతి

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లిలో గెద్దం వారి ఆవాస ప్రాంతంలో గల ప్రాథమిక పాఠశాలలను గతంలో మాదిరిగా ఐదు తరగతులు నిర్వహించే బేసిక్ ప్రయిమరీ పాఠశాలగా మార్చాలంటూ ప్రజాప్రతినిధులతో పాటు స్థానికులు శనివారం డిఇఒ షేక్‌సలీంబాషాకు, ఎంఇఒ లక్ష్మీనారాయణ లకు వినతి పత్రం సమర్పించారు. గత ఏడాది 3, 4, 5, తరగతులను స్థానిక హైస్కూల్లో విలీనం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న విలీన ప్రక్రియలో భాగంగా మెయిన్ ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రయిమరీ పాఠశాలగా గుర్తించి హైస్కూల్లో 3,4,5 తరగతుల వారిని మళ్లీ రెండవ సారి విలీనం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు ఈ ప్రాంతం నుంచి విలీనమైన 20 మంది విద్యార్థులను తిరిగి పూర్వం మాదిరిగా విలీనం చేయాలని వినతి పత్రంలో కోరారు. గెద్దం వారి పేట నుంచి హైస్కూల్ కి వెళ్లేందుకు బాల బాలాజీ దేవస్థానంనకు రాకపోకలు సాగించే యాత్రికుల వాహనాల రద్దీ తో పాటు, ఇదే రహదారిలో మద్యం దుకాణం, కుక్కల బెడదతో తమ చిన్నారులకు ఏ ముప్పు సంభవిస్తుందోనని చాలామంది ప్రయివేటు పాఠశాలలను ఆశ్రయించే పరిస్థితులు నెలకొన్నాయన్నారు వినతి పత్రం సమర్పించిన వారిలో సర్పంచ్ గెద్దం మంగా లక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు బొంతు నీలిమ,, పిఎసిఎస్ మాజీ ఛైర్పర్సన్ గెద్దం కృష్ణమూర్తి, విద్యా కమిటీ ఛైర్మన్ కె.విజయ, స్థానికులు పాల్గొన్నారు.

'ఎన్ఎంఎంఎస్'లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మండపేట


మెరిట్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జాతీయ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో మండలం లోని వెలగతోడు జడ్‌పి ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం కె.లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పొదిలాపు ప్రణవి, శొంఠేణి సుప్రజ రమణి, వానపల్లి ఈశ్వర వర ప్రసాద్, షేక్ అబ్దుల్ నజీర్, కాసాని వెంకట సుభాష్‌లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ.48 వేల నగదును కేంద్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ కింద పొందుతారన్నారు. స్కాలర్షిప్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను హెచ్‌ఎం కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యస్. శ్రీనివాసరావు, యంయం.అలీ, ఆర్.ఏసు రాజు, సిహెచ్.సాయి బాబు, ఉంగరాల వీరభద్రరావు, జనార్ధనరావు, మహమ్మద్ సఫీర్ అహమ్మద్, యం.సహదేవుడు, ఎ.ఆనందరాజు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -మామిడికుదురు


మాకన్నపాలెంలో ఆర్థిక అక్షరాస్యతపై ఉపాధి కూలీలకు అవగాహన

జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఫైనాన్సియల్ లిటరసీ ఎస్.విజయ్ కుమార్, కౌన్సిలర్ ప్రసాద్ సూచించారు మాకన్న పాలెంలో ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమంలో భాగముగా శనివారం ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి విధిగా లావాదేవీలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష యోజన లో ప్రతి ఏడాది రూ.20 చెల్లించి 18 నుంచి 70 ఏళ్ల వారికి ప్రమాద బీమా రూ.రెండు లక్షలు వర్తిస్తుందన్నారు. జీవనజ్యోతిలో ఏడాదికి రూ.436 చెల్లించి న 18 నుంచి 50 ఏళ్లవారికి సహజ మరణానికి కూడా రూ.రెండు లక్షలు సాయం అందుతుందన్నారు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఉపాధి హామీ, డ్వాక్రా, ఇతర రంగాల కార్మికులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్


స్వచ్ఛ దివస్‌లో పాల్గొన్న కలెక్టరేట్ ఎఒ తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

పరిసరాల పరిశుభ్రతతో భాగంగా ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం జిల్లాలో నిర్వహించారు.

అమలాపురం: ప్రతీ ఒక్కరి జీవితం లో స్వచ్ఛతను ఒక భాగంగా అలవర్చుకోవాలని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయపు పరిపాలనాధికారి కె .కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.శనివారం స్థానిక కలెక్టరేట్లో కార్యాలయం లో సిబ్బంది అందరూ పరిశుభ్రత కార్యక్రమాలను సమిష్టిగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల కు మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్ర మం నిర్వహిస్తున్నామని అన్నారు. అత్యంత పరిశుభ్ర జిల్లా గా కోనసీమ జిల్లాను తీర్చిదిద్ది స్వచ్ఛత ర్యాంకులలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, వికాస సిబ్బంది రవితేజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐ.పోలవరం: మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ, విద్యాసంస్థ లలో ను స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ నిర్వహించారు. జి.మూలపొలంలో ఉన్న ఎంపిపి పాఠశాల, హైస్కూల్ లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పరి శుభ్రం చేసినారు. బర్డ్ ఫ్లూ కారణంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు రోజుల నుండి విద్యార్థులకు మధ్యాహ్నం బోజనలో కోడి గుడ్లు వేయటం లేదని ప్రధానోపాధ్యాయులు రేవు అప్పల స్వామి తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామ నుండి 23మంది విద్యార్థులు పడవ ద్వారా గోదావరి నది దాటి మా పాఠశాలకు వస్తున్న సందర్భంగా లైఫ్ జాకీట్లు కావాలని డిఇఒ డాక్టర్ షేక్ సలీమ్ బాషాను కోరామన్నారు. ఆయన వెంటనే స్పందించి మా విద్యార్థులకు లైఫ్ జాకెట్లు కలెక్టర్ ఆర్.మహేష్ ఆదేశాల ప్రకారం 24గంటల్లో విద్యార్థులకు అందజేసినారని అన్నారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ ఛైర్మన్ సంగాని ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు రేవు అప్పల స్వామి ,గ్రామ పెద్దలు కలెక్టర్, డిఇఒకు కృతజ్ఞతలు తెలియజేసినారు. విద్యాకమిటీ ఛైర్మన్ ఆదినారాయణ పాఠశాల కు రెండు ఫ్యాన్‌లు, రూ 6వేలు విలువచేసే సౌండ్ సిస్టమ్‌ను ప్రధానోపాధ్యాయుడుకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్.గుర్గా ప్రసాద్ ,హైస్కూల్ హెచ్.ఎం జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.


ముమ్మిడివరం నగరపంచాయతీలో ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్, ఉద్యోగులు

ఆలమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంతో పల్లెలు పరిశుభ్ర వాతావరణంతో పాటుగా అహ్లాదకరమైన రీతిలో ఉంటాయని ఎంపిడిఒ, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎ.రాజు, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ సంయుక్తంగా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను వివరించారు.

కపిలేశ్వరపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంతో నే పల్లెలు పరిశుభ్రత వాతావరణం లో ఉంటాయని ఎంపిడిఒ కె.రత్నకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆధ్వర్యంలో కార్యాలయం పరిశుభ్రత నిర్వహించి , మొక్కలు నాటారు. అలాగే ఆయా గ్రామాల్లో అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ కలిసి ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. అనంతరం పారిశుధ్య నిర్వహణలో లో భాగంగా ప్రతిజ్ఞలు నిర్వహించి, గ్రామాల్లో అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి ఎంవివిఎన్ ఈశ్వరరావు, మండల పరిషత్ ఎఒ జి రాజేంద్ర ప్రసాద్, ఎస్‌పిహెచ్‌ఇఒ జె. మల్లికార్జునుడు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డులలో తడి, పొడి, హానికర చెత్తలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎఇ పివి.సుధాకర్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్, టిపిఒ రాజేష్ బాబు, శానీటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రాజు, మెప్మా సిఒ రాజేశ్వరి, సచివాలయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జి.మూలపాలంలో పాఠశాల వద్ద ..


ఆలమూరు మండల కేంద్రంలో స్వచ్ఛ దివస్



కపిలేశ్వరపురంలో ఎంపిడిఒ, ఉద్యోగుల ప్రతిజ్ఞ

కార్టూ'నిజం'




ఆర్థిక సాయం అందజేస్తున్న తహశీల్దార్ పి.శ్రీపల్లవి

విద్యార్థుల మౌలిక సౌకర్యాలకు తహశీల్దార్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పి.గన్నవరం

మండలంలోని నరేంద్రపురం గురుకుల పాఠశాల విద్యార్థుల మౌలిక సౌకర్యాల నిమిత్తం పి.గన్నవరం తహశీల్దార్ పి.శ్రీపల్లవి వ్యక్తిగత సహాయంగా రూ.30 వేలు శనివారం స్కూల్ ప్రిన్సిపల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సహ అధ్యాపకులు, విద్యార్థులు పి.గన్నవరం తహశీల్దార్ పి.శ్రీపల్లవికి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - రావులపాలెం

మండలపరిధి పొడగట్లపల్లి ఉన్నత పాఠశాలలో క్లస్టర్ టీచర్స్ శిక్షణా తరగతులు నిర్వహించారు. పొడగట్లపల్లిలో ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ సెక్రటరీ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు విద్యాశాఖాధికారి బైర్రాజు శ్రీనివాసరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రభుత్వం వారు విధి విధానాలతో ఏర్పాటు చేసిన క్లస్టర్ టీచర్స్ శిక్షణ నిర్వహించి అజెండా అంశాలను గ్రేడ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొడగట్లపల్లి, గోపాలపురం, ముమ్మిడివరప్పాడు,లక్ష్మీ పోలవరం ఉన్నతపాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 82 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పొడగట్లపల్లి ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు పరిశీలిస్తున్న ఎంఇఒ

'ఎంపిఎస్' విద్యార్థులకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - మండపేట

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండపేట రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండపేట ఎంపిఎస్ విద్యార్థులు సత్తాచాటారు. రెండు విభాగాల్లోనూ, ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలతో మొత్తం ఆరు స్థానాలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ముమ్మిడివరం లో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యాక్రమానికి కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ హాజరై విద్యార్థులను, స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు, చిత్ర లేఖనం లో తొలి మూడు స్థానాల్లోనిలిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.



బహుమతులు సాధించి మండపేట ఎంపిఎస్ విద్యార్థులతో కలెక్టర్ తదితరులు

పట్టభద్రుల్లో పట్టు కోసం...

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పట్టభద్రుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో 35 మంది అభ్యర్థులు తలపడుతున్న విషయం విధితమే. పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల రాఘవులతో పాటు కూటమి, రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియాతో పాటు మరో 32 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. పట్టభద్రుల భవిష్యత్తును నిర్దేశించే ఈ ఎన్నికల్లో అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించిన అధికారులు తాజాగా అపఖ్యాతి మూటకట్టుకోవటం అభ్యర్థులతో పాటు ఓటర్లను ఆందోళనకు గురి చేస్తుంది. కూటమి అభ్యర్థి నామినేషన్ మొదలుకొని ఇప్పటి వరకూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కూటమి అభ్యర్థి ఓటర్లకు రవాణా ఛార్జీలు అందజేయడం, ఓటర్ల ఫోన్ నెంబర్ల జాబితా సేకరించడం వంటివి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. సోషల్‌మీడియాలో సైతం వార్తలు చక్కర్లు కొట్టాయి. అధికార యంత్రాంగం ద్వంద వైఖరికి ఇటువంటి ఉదాహరణలు దర్పణం పడుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా పునరాలోచించి నిస్పక్షపాతంగా వ్యవహరించాలని ఓటర్లు కోరుతున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థికి పెరుగుతున్న ఆదరణ

పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు రోజురోజుకూ పట్టభద్రుల్లో ఆదరణ పెరుగుతోంది. పలు ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందగా ముందుకొచ్చి రాఘవులు గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సమస్యలపై శాసన మండలిలో గళం వినిపించి విజయ కేతనం ఎగుర వేసిన చరిత్ర పిడిఎఫ్ సొంతం. ఇటీవల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి గురుమూర్తి విజయఢంగా మోగించిన విషయం విధితమే. ఉపాధ్యాయ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి తమ గళం వినిపించే అభ్యర్థిని మొదటి ప్రాధాన్యతా ఓటుతోనే గెలుపు శిఖరాలను దరిచేర్చారు. తాజాగా పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లోనూ అదే పునరావృతం కానుందని విశ్లేషకులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిన విషయం విధితమే. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. మరో వైపు ఉద్యోగులకు కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వలేదు. కొత్త పిఆర్‌సి కమిషన్‌ను సైతం వేయలేదు. దీంతో ప్రభుత్వంపై ఆయా వర్గాలు సంతృప్తికరంగా లేవు. ఈ నేపథ్యంలో పోరాట చరిత్ర కల్గిన పిడిఎఫ్ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తోంది.

భయ పెడుతున్న బర్డ్ ఫ్లూ

బర్డ్ ఫ్లూ జిల్లా ప్రజలను భయపెడుతోంది. జిల్లాలోని పెరవలి మండలం కానురులోని పౌల్ట్రీలో కోళ్ల మృత్యువాతకు బర్డ్‌ఫ్లూ కారణమని శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో పశుసంవర్ధక శాతతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సైతం అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపడుతోంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మనుషులకు సైతం వ్యాధి వ్యాపిస్తుందనే ప్రచారం ఊపందుకుంది. మరోవైపు చికెన్, గుడ్లు విక్రయాలపైనా తీవ్ర ప్రభావం పడింది. రెడ్ జోన్ పరిధిలో ఇప్పటికే చికెన్‌షాపులు మూతపడిన విషయం విధితమే. పట్టణ ప్రాంతాల్లోనూ మాంస ప్రియులు చికెన్ కొనుగోలు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ధరలు పాతాళంలోకి చేరాయి. ఫలితంగా పౌల్ట్రీ రంగానికి మరో ఎదురు దెబ్బ తగినట్లైంది. ఇటువంటి విపత్తుల నుంచి ప్రభుత్వమే ఆదుకోవాలని పౌల్ట్రీ నిర్వహకులు కోరుకుంటున్నారు. నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎండలు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి వేడి గాల్పులు ఊపందుకోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటంలేదు. ఫిబ్రవరి రెండవ వారంలోనే ఇలా ఉంటే మే నెలలో తారాస్థాయికి చేరతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తోడు అనధికార విద్యుత్ కోతలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారాయి. ఉమ్మదీత, ఉక్కపోతతో ప్రజలు అవస్థలుపడుతున్నారు. పాలనా యంత్రాంగం ఇప్పటికైనా చొరవ చూపి అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు.



నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామం శివారు పేకాడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం సాయంత్రం ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో పేకాటశిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,800 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అగ్నిప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గదిలో ఉన్న పెట్రోల్ బాటిల్ కిందపడి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఒక మహిళకు గాయాలయ్యాయి. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. లొల్ల గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మీకాంతం(48). ఈమెకు ముగ్గురు సంతానం. భర్త చనిపోయి సుమారు 20 సంవత్సరాలు అవుతోంది. ఇంటి వద్ద కిరణా షాపు పెట్టుకుని జీవనం సాగిస్తోంది. శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంటిలోని పెట్రోలు బాటిల్ లో ఉన్న పెట్రోల్ పొరపాటున ఒలిగి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో లక్ష్మీకాంతం చీర అంటుకుని మంటలలో కాలిపోతుండగా తల్లిని చూచి కుమారులు ఇద్దరు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పెద్ద కుమారునికి, తల్లి లక్ష్మీకాంతంకు గాయాలయ్యాయి. వీరిద్దరినీ 108లో కొత్తపేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం కోసం రాజమహేంద్రవరం డాక్టర్లు సిఫారసు చేయడంతో ఇద్దరు చికిత్స పొందుతున్నారు ఆస్పత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

అవివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జి.రాగంపేట గ్రామానికి చెందిన అవివాహిత అదృశ్యం అయినట్లు ఆమె కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

ఉపాధ్యాయునితోనే బోధన సాధ్యం

విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ అబ్రహాం
క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టెక్నాలజీ ఎంత మారినా విద్యార్థులకు టీచర్ ద్వారానే బోధన సాధ్యం అని, టెక్నాలజీ టీచర్‌కు ప్రత్యామ్నాయం కాలేదని రాష్ట్ర విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.అబ్రహాం అన్నారు. స్థానిక లాలా చెరువు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్రహాం మాట్లాడుతూ..పాఠశాలల్లో ఎన్‌రోల్ మెంట్‌పై దృష్టి సారించాలన్నారు. బడి ఈడు బాలబాలికలు విధిగా బడిలోనే ఉండాలన్నారు. ఉపాధ్యాయులు బోధనలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించాలన్నారు. ఉపాధ్యాయులతో కలిసి ఆన్‌లైన్ సెషన్‌లో కమిషనర్ సూచనలు వెబెక్స్ ద్వారా విన్నారు. జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ పభుత్వ పాఠశాలలకు ఎక్కువగా పేదపిల్లలే వస్తారన్నారు. వారి అభ్యున్నతికి పాటు పడాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా క్లస్టర్‌లుగా విభజించి ఒకో క్లస్టర్‌లో కనీసం 10 పాఠశాలలు ఉండేలా చేశారన్నారు. ఇక నుంచి ఈ క్లస్టర్ సమావేశాలు ప్రతినెలా మూడవ శనివారం ఒకరోజు మాత్రమే జరుగుతాయన్నారు. ఒకవేళ మూడవ శనివారం సెలవైతే నాల్గవ శనివారం జరుగుతాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ క్లస్టర్ సమావేశాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యంత శ్రద్ధగా వీటిని నిర్వహించాలన్నారు. క్లస్టర్ సమావేశాల పరిశీలనకు నోడల్ అధికారులను నియమించామన్నారు. అజెండా ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి, కార్యాలయానికి రిపోర్ట్ పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

3వ రోజు అంగన్‌వాడీల శిక్షణ

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని యర్నగూడెం హై స్కూల్లో అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణ శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. వికలాంగ పిల్లల స్క్రీనింగ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సెంటర్లో ఉన్న పిల్లల్లో అభివృద్ధి ఆటంకాలు ఉన్నవారిని, వైకల్యాలు ఉన్నవారిని ముందుగా ఏలా గుర్తించాలి, అభివృద్ధి మైలురాళ్లలో జాప్యం తెలుసుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, శశికళ, విజయశాంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - కడియం

ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కడియం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్నమాధురి రోగులకు, వారి సహాయలకు, సిబ్బందికి సూచించారు. స్వచ్ఛత కార్యక్రమం, మెడికల్ క్యాంప్‌లో భాగంగా ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందికి శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వార్డుల్లో వివిధ రంగుల డస్ట్ బిన్ల గురించి, ఏ డస్ట్ బిన్లలో ఏ వ్యర్థాలు ఎలా వెయ్యాలో శానిటేషన్ సిబ్బందికి, వార్డుల్లోఉండే రోగుల సహాయకులకు వివరించారు. నర్సింగ్, పారామెడికల్, శానిటేషన్ సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. నిత్యం ఆసుపత్రిని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.

సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

ఆలిండియా సివిల్ సర్వీసెస్ పురుషుల, మహిళల హాకీ టోర్నమెంట్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది.కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్‌పి జి.బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్.భావన, అర్జున అవార్డు గ్రహీతలు ఎన్.మహమ్మద్ రియాజ్, పద్మశ్రీ ఎన్.ముఖేష్‌కుమార్, సివిల్ సర్వీసెస్ క్రీడల బోర్డు కన్వీనర్ రాజ్‌కుమార్ వర్మ పాల్గొన్నారు. డిఎస్ఎ క్రీడా మైదానంలోని హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జాతీయ పతాకాన్ని, టోర్నమెంట్ పతాకాన్ని, రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతీయ క్రీడల బోర్డులకు ప్రాతినిధ్యం వహిస్తూ టోర్నమెంటులో పాల్గొంటున్న 44 హాకీ జట్లు మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. టోర్నమెంట్‌ను ప్రారంభ సూచికగా కలెక్టర్ షాన్‌మోహన్ బెలూన్లను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఆలిండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌కు ఆతిధ్యం ఇచ్చే అవకాశం కల్పించినందుకు సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ బోర్డ్‌కు ధన్యవాదాలు తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికి స్వాగతం పలికారు. క్రీడా స్పూర్తితో ఈవెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడలతో పాటు కాకినాడ జిల్లాలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలను కూడా క్రీడాకారులందరూ తిలకించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తొలిసారి ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని, ఆతిధ్యం, ఆహారం వంటి అంశాలకు సంబంధించి ఏవైనా లోపాలు ఉంటే సర్దుకోవాలని కోరారు. టోర్నమెంట్ నిర్వహణలో వివిధ అంశాలను స్పాన్సర్ చేస్తూ ఆర్థిక సహకారాన్ని అందించిన కార్పొరేట్, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు అన్నింటికి ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



తలపడుతున్న జట్లు



ప్రారంభోపన్యాసం చేస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగిన 38వ జాతీయ క్రీడలు-2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మొట్టమొదటిసారిగా జిమ్నాస్టిక్స్ విభాగంలో బంగారు పతకం సాధించిన కాకినాడ జిల్లా క్రీడాకారిణి ఎస్‌కె.యాసిన్‌ను, కోచ్ సురేష్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

తొలి రోజు విజేతలు

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 తొలిరోజు నిర్వహించిన పోటీల్లో హిమాచల్ ప్రదేశ్-హర్యానా జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోటీలో హర్యానా 14-0 తేడాతో హిమాచల్ ప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది.కర్ణాటక- పాండిచ్చేరి జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్లో పాండిచ్చేరి 10-1 తేడాతో కర్ణాటక రాష్ట్రంపై విజయం సాధించింది.

నిలిచిన తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నగర పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీల్లో గత రెండు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల ఎస్‌సి ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటునానరు. నీటి సరఫరా ఆగిపోయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కులాయిల ద్వారా సరఫరా ఆగిపోయినా ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్లస్టర్ స్కూల్స్ బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట, గండేపల్లి

క్లస్టర్ స్కూల్స్‌ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని వేట్లపాలెం క్లస్టర్ హెచ్ఎం పి.అనురాధ తెలిపారు. శనివారం క్లస్టర్ ప్రారంభ సమావేశం వేట్లపాలెంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 117 జిఒను ప్రభుత్వం రద్దు చేసిందని, మూడు రకాల స్కూల్స్ ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇచ్చిందన్నారు. రోల్ తక్కువ ఉన్న పాఠశాలను ఫౌండేషన్ స్కూల్‌గా మార్పు చేసిందన్నారు. రోలు ఎక్కువగా ఉన్న పాఠశాలలను మోడల్ స్కూల్‌గా మార్చిందన్నారు. క్లస్టర్ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలు ఇవ్వాలన్నారు. రాబోయే ఉపాదిలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ జాయింట్ సెక్రటరీ కెవిఆర్.చౌదరి, క్లస్టర్ స్ట్రాంగ్ టీచర్లు ఎం.నాగరాజు, జి.చక్రవర్తి, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గండేపల్లి మండలంలో పలు ప్రాంతాల్లో క్లస్టర్ల వారీగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శనివారం జరిగింది. గండేపల్లి క్లస్టర్ సమావేశం స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలోనూ, మల్లేపల్లి క్లస్టర్ సమావేశం ఉన్నత పాఠశాలలోనూ, కె.నాయకంపల్లి క్లస్టర్ సమావేశం ఉన్నత పాఠశాలలో జరిగింది. గండేపల్లి క్లస్టర్ సమావేశంలో ఎంఇఒ కెహెచ్.నాయక్, హెచ్ఎం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి -గోకవరం

ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వనజాకుమారి అన్నారు. శనివారం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ కన్వీనర్ డాక్టర్ వనజాకుమారి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఝాన్సీరాణి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో చోరీల కట్టడి

ప్రజాశక్తి - కాజులూరు

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని చోరీలను కట్టడి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎఎస్‌పి పాటిల్ దేవరాజ్ మనిష్ అన్నారు. శనివారం మండలంలోని కోలంక గ్రామంలో ఇటీవల జరిగిన గొలుసు చోరీ సంఘటన స్థలాలను ఆయన పరిశీలించారు. చోరీకి గురైన మహిళల నుంచి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చోరీ సంఘటన జరగకుండా ముఖ్య కూడళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదిక పంపామని, అప్పటివరకు స్థానికంగా ఉన్న వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కొత్తగా ఎవరు వచ్చినా వారిపై నిఘా ఉంచాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చోరీలు అరికట్టేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో సిఐ కృష్ణచైతన్య, గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ అవసరం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై అందించే పథకాలకు రైతు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని చేబ్రోలు, మల్లవరం గ్రామాల్లో ఆర్ఎస్‌కెలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1.34 లక్షల మంది సొంత భూమి కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 61 వేల మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. మిగిలిన రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

ముగిసిన రహదారి భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు శనివారం 36వ జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలు-2025 ముగింపు సమావేశం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన ఆటో డ్రైవర్లు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రహదారి భద్రత నిరంతర ప్రక్రియని వాహన చోదకులు, పాదచారులు నిత్యం రహదారి నియమాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు తమ వాహనాన్ని నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను నియంత్రించాలని, వాహనదారులు నడిపే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన పెంపొందిం చాలన్నారు. రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలో భౌగో ళిక పరిస్థితులను బట్టి కాలువ గట్ల రోడ్లపై పయనించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉదయాన్నే విపరీతమైన మంచుతో రోడ్లు ఉన్నాయని ఆ సందర్భంలో కూడా వాహనదారులు మరింత జాగ్రత్తగా వాహనాలను నడపాలన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాన్ని నడపాలన్నారు. నాలుగు చక్రాల వాహనాదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలని వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనా లు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు.అదేవిధంగా ఆటో రిక్షా లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. కళాశాలలో అవగాహన సదస్సులు కల్పించడంతో పాటు అర్హులైన వారికి డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని సూచించారు. ప్రమాదాలు సంభవించిన వెంటనే గుర్తించి క్షతగాత్రులకు కొరకు 108 అత్యవసర వైద్య సేవలు వాహనానికి కాల్ చేయడం ప్రాథమిక చికిత్సలకు సిఫార్సు చేసి ఆదుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. వాహన దారులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగిందని స్థానిక రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు.. డ్రాయింగ్ వ్యాసరచన పోటీలలో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసు, కాశి లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు మొక్క అందజేస్తున్న రవాణాశాఖాధికారి తదితరులు



పంపిణీ చేస్తున్న నామన ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాంబాబు

నామన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి,- మామిడికుదురు

నామన ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపకులు జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు అన్నారు మగటపల్లిలో నామన కృష్ణవేణి జ్ఞాపకార్థం 100 మంది పేద మహిళలకు శనివారం చీరలు అందజేశారు. డాక్టర్లు నామన వినోద్, నామన శృతి ల ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలవాలని సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొలిశెట్టి జయరామ్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొలిశెట్టి ప్రభుదాస్, సరెళ్ల సత్యనారాయణ, కుంపట్ల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రస్తుత రబీ సీజన్లో సాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు సుమారు రూ.1 కోటి8 లక్షలతో డ్రెయినేజీలపై అడ్డుకట్టలు వేసి ఆయిల్ ఇంజన్ల ద్వారా సాగునీటిని సరఫరా చేయడం, కాలువల గేట్ల షట్టర్లు మరమ్మతులు, కాలువ గండ్లు పూడ్చటం వంటివి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు డ్రెయినేజీ విభాగ ఇంజినీర్లు వ్యవసాయ శాఖ అధికా రులతో సంయుక్తంగా సాగునీటి ఎద్దడిని అధిగమించే విధి విధానాలపై సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్లో 1,65,000 ఎకరాలు సాగులో ఉందని, ఈ యొక్క సీజన్ మార్చి నెలాఖరులో గోదావరి నది ఎగువ భాగంలో నీటి ప్రవాహం తగ్గి సాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్ప న్నమయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టా మని తెలిపారు. సాగు నీటి ఎద్దడిని అధిగమించేందుకు 70 ప్రాంతాలను గుర్తించి డ్రెయినేజీలలో 41 పనులు కొరకు రూ.92 లక్షల అంచనాలతో డ్రైనేజీ విభాగం ద్వారా ప్రతిపా దనలను సమగ్ర వివరాలతో రూపొందించామన్నారు. త్వరలో అంచ నాలు రూపొందించి పనులకు పరిపాలన ఆమోదం నిధులు మంజూరు చేస్తామన్నారు. జలవనరుల విభాగం ద్వారా కాలువ గేట్ల షట్టర్లు మరమ్మత్తు లు గండ్లు పూడ్చడం కొరకు 11 పనులను రూ.16 లక్షలతో నిర్వహిం చేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ యొక్క పనులను వ్య వసాయ శాఖ డ్రైనేజీ జలవనరుల శాఖ పర్యవేక్షణలో నీటి వినియోగదారుల సంఘాల కు నామినేషన్ ప్రాతిపదికన అప్పగించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వారాబంది విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తూ సాగునీటి వినియోగాన్ని గరిష్టతరం చేయాలన్నారు. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలలో వరి నాట్లు ముందుగా వే యడం వల్ల పంట కోతకు ముందుగానే వస్తుందని ఆ నియోజకవర్గాల్లో పెద్దగా నీటి ఎద్దటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. తూర్పు డెల్టాలో పంట కోత ముందుగా వస్తుందన్నారు. ఆ యొక్క నీటిని సెంట్రల్ డెల్టాకు మళ్లించాలని ఇంజనీర్లకు సూచించారు. ఐ.పోలవరం మండలంలో 33, కాట్రేనికోనలో 4, అల్లవరంలో 5, ఉప్పలగుప్తంలో 4 మల్కిపు రంలో 3, సఖినేటిపల్లి లో 3, రాజోలు 3, మామిడికుదురులో 3, కొత్తపేటలో 2, కె.గంగవరంలో 3, కాజులూరులో 1, రాయవరంలో 1 ఆలమూరులో 2, కపిలేశ్వర పురంలో 1, రామచంద్రపురం మండలంలో 1 డ్రెయి నేజీ పనులను ప్రతిపాదిం చినట్లు తెలిపారు. కార్యక్ర మంలో జెసి టి.నిషాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డ్రెయినేజీ విభాగం కార్య నిర్వా హక ఇంజినీర్ ఎంవివి.కిషోర్, జల వనరులశాఖ డివిజన ల్ ఇంజినీర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.